# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

### ❖ ఆ పార్టీ వచ్చేది ఉన్నదా..? సచ్చేది ఉన్నదా..?

మాకు ఆరెకరాలు భూమి ఉన్నది. వరి, పసుపు, మక్క వేస్త. పదేండ్ల కింది దాంక కరెంట్ లేక అరిగోస పడ్డం. షిఫ్టుల కింద కరెంటు అచ్చేది. ఓ సారి 4 గంటలు, ఓసారి 2 గంటలు, ఒక్కోసారి 3 గంటలు కరెంటు ఇచ్చేది. తెల్లందాక పోయి మోటర్ పెట్టచ్చేది.. కేసీఆర్ పదవిల ఎక్కినంక కరెంటు మంచిగ ఉంటంది.. షాటేజ్ ఏంలేదు. సొలతిగుంది. పొద్దుందాంకనే పొలం పారిచ్చుకుంటన్నం.. ఇప్పటి దాంక లోటు లేకుంట ఇచ్చి కాంగ్రెస్ వస్తె 3 గంటలు ఇస్తమంటె రైతులు ఎట్ల ఒప్పుకొంటరు.. రైతులు మల్ల రాత్రింబవళ్లు బాయిల పొన్ననే తిరుక్కుంట ఉండాల్నా. ఆ పార్టీ వచ్చేది ఉన్నదా..? సచ్చేది ఉన్నదా..? ఎందుకిట్ల మాట్లాడుతున్నరు. మాతో మీకు వద్దు. మా తెరువు రావద్దు. మాకు ఇప్పడే మంచిగుంది.

**- బాసనపెల్లి శ్రీనివాస్, రైతు ఇబ్రహీంపట్నం**

### ❖ మా నాన్న రాత్రంతా పొలంకాన్నే ఉండెటోడు

నాడు కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎప్పుడు వస్తదో తెల్వక మా నాన్న మోటర్ కాన్నే రాత్రంతా ఉండేటోడు. ఎప్పుడొస్తతో తెల్వక అన్నే ఉండేటోళ్లం. అటు చూత్తుండగానే వస్తుండే.. ఒక్క మడికూడా పారకముందే పోతుండె. కానీ సీఎం కేసీఆర్ వచ్చాక 24 గంటల కరెంట్‌తో బాధలన్నీ పోయినయి. పొలంకాడికి ఎప్పుడంటే అప్పుడు పోయి మోటర్ పెట్టుకుంటున్నం. సంబురంగా ఎవుసం చేసుకుంటున్నం. రేవంత్ రెడ్డి వ్యవసాయానికి 24 గంటలు ఎందుకు.. మూడు గంటలు చాలదా..? అంటున్నడటా..? కరెంట్ వాని ఇంట్లకెళ్లి ఇస్తున్నడా..? ఆ కరెంట్‌తో ఎవు సం ఎట్ల చేస్తం. 10 హెచ్‌పీ మోటర్ వాడాలని అంటున్నడట..? ఆ మోటర్లు ఎవడన్నా వాడుతడా..? మతి ఉండే మాట్లాడుతున్నడా..?, రేవంత్ నీ పని నువ్వు చూసుకో. మా గురించి నీకు అవసరం లేదు.

**- కోడి గంగయ్య. రైతు, కొత్తపేట (ఎండపల్లి)**

నాకు బండలింగాపూర్‌లో ఎనిమిదెకరాల భూమి ఉంది. వరి, పసుపు, మక్క వేస్త. ఎవుసానికి గంటల లెక్క కరెంట్ ఇస్తామని కాంగ్రెసోళ్లు చెప్పడం మంచిగా లేదు. 3 గంటలు కరెంట్ ఇస్తే ఎన్ని మడులు పారుతాయో వాళ్లకు తెలువదు. గతంలో కరెంట్ కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డం. అచ్చీరాని రెండు మూడు గంటల కరెంట్ కోసం రాత్రిపూట బావులకాడ జాగారం చేసేటోళ్లం. ఎన్టీఆర్ తర్వాత రైతులకు మంచి సవులత్ చేసింది కేసీఆర్ సారే. అందుకే మళ్లీ కేసీఆర్ సారే రావాలి. సార్ వచ్చిన తర్వాతనే వ్యవసాయం మంచిగైంది. రైతు లందరూ సంతోషంగ ఉన్నరు. ఇసోంటి టైంల కాంగ్రెసోడు మూడు గంటలు, 10హెచ్‌పీ మోటర్లు అని పరేషాన్ చేస్తున్నడు. అటు బీజేపోడు మోటర్లకు మీటరు పెడుతా అంటున్నరు. మమ్ముల ఎందుకు పగబడుతున్నరు. మీరూ వద్దు.. మీ కరెంట్ వద్దు. మోటర్లు వద్దు. మళ్లీ కేసీఆర్ సారు వస్తేనే అన్నీ సొలత్‌గా ఉంటయి.

**- బద్ధం గంగాధర్‌రెడ్డి, రైతు, బండలింగాపూర్ (మెట్‌పల్లి)**

### ❖ మీ మూడు గంటలు వద్దు.. వాళ్ల మీటర్లు వద్దు..

### ❖ కరెంట్‌ను ఎత్తివేసే కుట్ర..

మూడు గంటలని ఒకడు.. 5 గంటలని ఇంకొకడు.. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తామని మరొకడు అంటున్నడు. 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలని అంటడు. ఎవల్ని నమ్మాలి మేం. పూటకోమాట మాట్లాడి మమ్ముల ఆగంజేస్తున్నరు. కాంగ్రెసోళ్లది ఎన్నడన్నా.. ఎవుసం చేసిన మొఖమేనా..? ఎందుకిట్ల మాట్లాడుతున్నరు. అటీటు చేసి ఉచిత కరెంట్ ఎత్తేయాలని పెద్ద స్కెచ్ వేసిన్రు. మీ పాలనలో పడ్డ కష్టాలు మేం ఇంకా మరి చిపోలేదు. రాత్రిపూట కరెంట్ కోసం బావులకాడికి పోయి ఎందరో చనిపోయిన్రు. ఎవుసం నడువక వలసపోయిన్రు. జీవితాలు ఆగమైనయి. మళ్లీ ఇప్పుడిప్పుడే కేసీఆర్ గవర్నమెంట్ల మంచిగ బతుకుతున్నం. 24 గంటల కరెంట్‌తో రంది లేకుంట పంటలు పండించుకుంటున్నం. ఎవనితో ఏం కాదు. వాళ్లు వచ్చేది లేదు. సచ్చేది లేదు. వాడు కరెంట్ వద్దంటే.. ఈ బీజేపోడు మోటర్లకు మీటర్లు పెడుతా అంటుండు. మా తెరువు వస్తే మీకు బుద్ధి చెబుతం.

**- బిడారి తిరుపతి. రైతు, రాంనూర్(వెల్గటూర్)**

# మీ దరిద్రపు పాలన మాకద్దు

## నాడు ఎన్ని కష్టాలు పెట్టారో మేం మరిచిపోలే

- యాభై ఏండ్లు పాలించి చేసింది గుండు సున్నా
- మూడు గంటలతో ఏం పంట పండించుకోమంటవ్
- మీరు వచ్చేది ఉందా..? సచ్చేది ఉందా..?
- తెలివి ఉన్నోడు ఎవడన్నా.. 10హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటడా..?
- ఒక్కో రైతు లక్ష రూపాయలు ఎక్కన్నుంచి తెమ్మంటరు
- మీరు ఫ్రీగా ఇస్తరా..? కొనిస్తరా..?
- స్పష్టం చేస్తున్న రైతులోకం

జగిత్యాల, నవంబర్ 24(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ డేంజర్ పార్టీ. రైతులను గోసపెట్టే పార్టీ. ముందునుంచీ రైతులకు వ్యతిరేకి. యాభై ఏండ్లకుపైగా పాలించి ఏం చేసింది..?, గుండు సున్నా. కరెంట్ ఇయ్యక, నీళ్లు ఇయ్యక గోసపెట్టింది. పంటలు ఎండిపోతున్నా కనీసం పట్టించుకోలె. చచ్చిపోతున్నా సంబంధం లేన్నట్లే ఉన్నది. వేలాది మందిని పొట్టనబెట్టుకున్నది. తెలంగాణ వచ్చి కేసీఆర్ సీఎం అయ్యాక 24 గంటల కరెంట్ ఇస్తుంటే.. కండ్లుమండించుకుంటున్నది. ఇప్పుడిప్పుడే మేం మంచిగా బతుకుతున్నం. ఆ దరిద్రపు పార్టీ మాకెందుకు..? ఏదో వెలగబెడతాం అన్నట్టు.. ఆ పార్టీ పార్టీ నాయకులు వచ్చి మాకు మాయమాటలు చెబుతున్రు. వాళ్లను ఎవడైనా నమ్ముతడా..? ఉరికిచ్చుకుంట కొడుతరు. బీఆర్ఎస్ సర్కారు 24గంటల కరెంట్ ఇస్తాంటే.. వాళు మూడుగంటలు ఇస్తరట.. మతి ఉండే మాట్లాడుతున్నరా..? 24గంటలు ఉండంగ వాని కరెంట్ ఎవరికి కావాలి..? 10 హెచ్‌పీ మోటర్ అంటున్నరు. ఒకసారి అందరూ ఆలోచించాలి. అంత పెద్ద మోటర్ రైతులెవరైనా వాడుతరా..? మేం ఇంత వ్యతిరేకిస్తున్నా..? మేమేదో చేస్తామంటూ నమ్మించే ప్రయత్నం చేస్తున్రు. మమ్మల్ని ఆగం చేయాలని చూస్తున్రు. మళ్లీ మేం మోసపోం. మా బతుకుల్లో మట్టి పోసుకోం' అని జిల్లా రైతులు స్పష్టం చేస్తున్నారు. బీఆర్ఎస్ సర్కారు రైతుల కోసం 24 గంటల కరెంట్, సాగునీరు, రైతుబంధు, రైతుబీమా ఇస్తున్నదని, అన్నదాతలు ఇప్పుడిప్పుడే సంతోషంగా బతుకున్నారని చెబుతున్నారు. కానీ, కాంగ్రెస్ ఓర్వలేకపోతున్నదని, అందుకే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని, మంచి పథకాలను రద్దు చేస్తామంటున్నదని మండిపడుతున్నారు. ఎన్నికల్లో ఎలాగైనా లబ్ధిపొందాలన్న ఉద్దేశ్యంతో అబద్ధపు హామీలు, ఝూటా మాటలు చెబుతున్నదని విమర్శించారు. ఆ పార్టీని నమ్మేది లేదని, ఈ ఎన్నికల్లో కచ్చితంగా బుద్ధి చెబుతామంటున్నారు. రైతుకు అన్ని విధాలా అండగా నిలిచిన బీఆర్ఎస్ సర్కారునే మళ్లీ గెలిపించుకుంటామని చెబుతున్నారు.

### ❖ వాళ్లు వద్దు. వాళ్ల కరెంట్ వద్దు.

20 ఏండ్ల కింద అప్పటి గవర్నమెంట్ రాత్రిపూటనే ఎవుసానికి కరెంటు ఇచ్చేది. ఇక పొలానికి నీళ్లు పెట్టుటానికి అర్ధరాత్రి పొలంకాడికి పొయ్యి నీళ్లు పెట్టిటోళ్లం. పురుగో పుట్రో కాళ్ల కింద ఏముందో తెలవకుంట మొండిగ కరెంటు కాడికి పొయ్యి కరెంటు పెట్టి నం. ఎప్పుడు కరెంటు ఉంటదో ఎప్పుడు ఉండదో తెలవక రాత్రంత జాగారం చేసేటోళ్లం. రాత్రంతా కూసుండి కరెంటు పెడితె ఒక్కమడి కూడా పారకపోయేది. తెలంగా ణ గవర్నమెంట్ అచ్చినంకగా తిప్పలు తప్పినయి. రాత్రిపూట కరెంటు కాడికి పోవుడు బందైంది. పగటీలే పొయ్యి కరెంటు పెడుతున్న, మళ్ల కేసీఆర్ అత్తెనే మా రైతులం మంచిగుంటం. లేకుంటె మళ్లీ టార్చి లైట్లు కొనుక్కునుడైతది. కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ బందైతది. బీజేపీ మోటర్లకు మీటర్లు పెడుతది. వాళ్లు వద్దు. వాళ్ల కరెంట్ వద్దు.

**- అన్నమనేని సత్యనారాయణరావు, రైతు, కిషన్‌రావుపేట(వెల్గటూర్)**

### ❖ కేసీఆర్ ఉండంగ మాకు ఏం కాదు..

కేంద్రం రైతుల కరెంట్ మోటర్లకు మీటర్లు పెడితేనే నిధులు ఇస్తామని, లేదంటే ఇవ్వమని చెప్పినా కేసీఆర్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికే పెద్దపీట వేసింది. కేంద్రం నిధులు ఇవ్వకున్నా పర్వాలేదు రైతులను మాత్రం ఇబ్బంది పెట్టలేమని కేసీఆర్ కరాకండిగా చెప్పి రైతులను ఆదుకున్నరు. తెలంగాణ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ పాలనలోనే రైతులు సంతోషంగా ఉన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్‌తో ఎవుసం సంబురంగా చేసుకుంటున్నరు. కాంగ్రెస్ మూడు గంటల కరెంట్ అంటున్నది. ఆ కరెంట్ పొలం పారుతదా..? ఎందుకా కరెంట్..? వాళ్లకేం పనిలేదా..? మా రైతుల మీద పడ్డరు. కాంగ్రెసోళ్లు వస్తే కరెంట్ ఆగంకావడమే కాదు. మోటర్లకు మీటర్లు కూడా పెడుతరు.. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలి.

**- బొడ్డుపల్లి సత్తన్న, రైతు, శ్రీరాములపల్లి(గొల్లపల్లి)**

### ❖ 10హెచ్‌పీ మోటర్లు కొనే స్థోమత రైతులకు లేదు..

మా గ్రామంలో 10 హెచ్‌పీ మోటర్లు ఏ రైతుకు లేదు. ఈ కాంగ్రెసోళ్లు 10 హెచ్‌పీ మోట ర్లు రైతులు వాడాలనడం విడ్డూరంగా ఉంది. మూడు గంటల కరెంటు ఇస్తం, 10 హెచ్‌పీ మోటర్లు వాడాలంటూ సోయిలేని మాటలు మాట్లాడుతున్రు. వారికి ఎవుసంపై అవగాహన లేదని అర్థమైంది. ఏ రైతు కూడా 10 హెచ్‌పీ మోటరు వాడడు. ఉన్న బావుల్లో 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లనే ఉపయోగిస్తున్నరు. మూడు గుంటల కరెంట్‌తో ఎన్ని ఎకరాలు పారుతుంది. 24 గంటల కరెంటు ఉంటే రైతుకు లాభం జరుగుతుంది. ఈ మూడు గంటల కరెంటుతో రైతులకు ఏం జరుగుతుందో కాంగ్రెసోళ్లు చెప్పాలి. వ్యవసాయం తెలువనోడు వ్యవసాయం గూర్చి మాట్లాడితే ఇలానే ఉంటుంది.

**- గడ్డం రాజేందర్ రెడ్డి, యువ రైతు, శ్రీరామలపల్లి(గొల్లపల్లి)**